## శంషాబాద్ లో ఘోర రోడ్డు ప్రమాదం

- చెట్టును ఢీకొన్న బైకు ఇద్దరు యువకులు మృతి
- మృతులు పశ్చిమ బెంగాల్, బీహార్ కు చెందిన వారిగా గుర్తింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు



8లో.

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 19, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి తెలుగువారి ఖ్యాతిని ఖండాతరాలకు చాటి చెప్పిన మహోన్నత శక్తి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా వ- నస్థలిపురం పనామా వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో కోట్లనుకోట్ల అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. ఎన్. టీ. ఆర్. భారతదేశ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించారు అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి రావడం జరిగింది అని గుర్తు చేశారు. అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని

వివరాలు 4లో..

## ప్రజా జ్యోతి నిజాన్ని నిర్భయంగా రాస్తుంది

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్
- ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు



చేవెళ్ల జనవరి 18(ప్రజా జ్యోతి): ప్రజాజ్యోతి పత్రిక నిజాన్ని నిర్భయంగా రాస్తుందని బిఆరచవతీతీచస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ను మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్ బిఆర్ఎస్ నాయకులతో

వివరాలు4లో..

## ఎల్లంపేట మున్సిపాలిటీలో కాషాయా జండా ఎగరేస్తాం



**- చైర్పర్సన్ అభ్యర్థినిగా రీతు నాయక్**
**-ఎంపీ ఈటల రాజేందర్**

ఎల్లంపేట్ మున్సిపాలిటీలో కాషాయా జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని సోను ఫంక్షన్ హాల్లో మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,

6లో..

## కంటోన్మెంట్ బోర్డు విలీనానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ రిలే నిరహార దీక్ష



బోయిన్ పల్లి, జనవరి 18.(ప్రజాజ్యోతి) : కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలనే డిమాండ్?తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం నుంచి రిలే నిరహార దీక్ష చేపట్టనున్నట్లు

3లో..

# మౌని అమావాస్య సందర్భంగా దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమం

## -చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయంలో అన్నదానం ప్రారంభిస్తున్న జంపన ప్రతాప్





**బోయిన్ పల్లి, జనవరి 18. (ప్రజా జ్యోతి):** మౌని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం, జయనగర్ చౌరస్తాలోని నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల వద్ద ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాలలో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ, పేదలకు ఒక పూట భోజనం అందించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అన్ని దానాలకన్నా అన్న దానం మిన్న అని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియా, వివిధ ఆలయాల కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, పుట్టి నర్సింహా, శ్రీకాంత్, రామరావు, అశోక్, కృష్ణ, అరుణ్ యాదవ్, క్రాంతి, ముప్పిడి మధుకర్?తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# టిబికె ప్లానర్స్ కన్స్ట్రక్షన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

## -యువత స్వయం ఉపాధితో ఎదగాలి

## -ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



**యాచారం, జనవరి 18 (ప్రజాజ్యోతి):** యువత స్వయం ఉపాధితో ఎదగాలని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన ఇంజనీరు భరత్.. టీబీకే ప్లానర్స్ కన్స్ట్రక్షన్ 2026 కొత్త ఏడాది క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. భరత్ కుమార్ ఇంజనీయార్ చదివి ఇంటి నిర్మాణ ప్లానర్గా ఎదిగడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఆయన ఆదర్శంగా తీసుకొని మరింత మంది ఉన్నత చదువులు చదివి స్వయం ఉపాధి రంగాల్లో అవకాశాలు పొందేలా రాణించాలని చెప్పారు. కార్యక్రమంలో ఇంజనీర్ తేరటి భరత్ కుమార్ , నాయకులు యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, సీనియర్ నాయకులు ఏట్టి లక్ష్మయ్య, సంగం రవి, కాల్వ. కుమార్, సందీప్, మహేశ్, నవీన్ తదితరులు పాల్గొనారు.

# రాజకీయాలకు నూతన నిర్వచనం తెలిపిన మహానుభావుడు నందమూరి తారక రామారావు

## -తెలుగు జాతి కీర్తిని ప్రపంచ నలుమూలలకు విస్తరింపచేసిన మహనీయుడు ఎన్టీఆర్

## - నందమూరి తారక రామారావు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, జనవరి 18 (ప్రజా జ్యోతి) :** రాజకీయాలకు నూతన నిర్వచనం తెలిపిన మహానుభావుడు, నటసార్వభౌముడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత నందమూరి తారక రామారావు అని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. తెలుగుదేశం నాయకులు దీపక్ చౌదరి ఆహ్వానం మేరకు జేఎన్టీయూ దగ్గర గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కూకట్?పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మట్లాడుతు నందమూరి తారక రామారావు నటసార్వభౌముడు అని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగు జాతి కీర్తిని ప్రపంచ నలుమూలలకు విస్తరింపచేసిన మహనీయుడు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసి తెలుగు జాతిని భారత దేశం గర్వపడేలా చేశారని అన్నారు. రామారావు స్ఫూర్తి తో ప్రస్తుత రాజకీయ నాయకులు రాష్ట్రలను పాలించాలని అన్నారు. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నుండి వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యం



**కూకట్ పల్లి, జనవరి 18 (ప్రజా జ్యోతి) :** ఇంటి నుండి కాలి నడకన వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం ఆంధ్ర ప్ర దేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, ధర్మ వరం గ్రామా నికి చెందిన నెలకుర్తి వెంకటేశ్వర్లు (75) ఇంటి వ్యవహారాలు చూసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా తన కుమారుడైన నెల కుర్తి నరసింహారావు (37), నగరంలో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ కూకట్ పల్లి లోని విజ్ఞాన్ పూరి కాలనీ, మైత్రి నగర్ శ్రీధర్ నిలయంలో నివాసం ఉంటున్నాడు. అదృశ్యమైన వెంకటేశ్వర్లు రోజు మాదిరిగానే శనివారం ఉదయం ఆరు గంటల సమయంలో వాకింగ్ చేస్తానని వెళ్లి ఇంటికి తిరిగి రాకపోయేసరికి ఆందోళనకు గురైన కుమారుడు నరసిం హారావు చుట్టుపక్కల వారిని, బంధుమిత్రుల దగ్గర వివరాలు అడిగి తెలుసుకోగా ఎంతకీ ఆచూకీ లభించకపోవడంతో కూకట్ పల్లి పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అదృశ్యమైన వ్యక్తి సుమారు 5.10 అంగుళాలు, తెల్ల రంగు చోక్క, దోతి ధరించి ఉన్నాడని ఎవరికైనా ఆచూకీ లభించినచో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు.

# తెలుగుజాతి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు ఎన్టీ రామారావు

## -పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, జనవరి 18 (ప్రజా జ్యోతి) :** తెలుగుజాతి ఇలవేలుపు, మరణం, జననం విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆ మహానుబావుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ అవార్డు గ్రహీత నందమూరి తారక రామారావు అని తెలియజేసారు. అన్న అనే పదానికి మారుపేరు, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించి ప్రజా సంక్షేమానికి సరికొత్త అర్థం చెప్పిన మహానుభావుడు అని అన్నారు. ఎంతో మందికి ఆయన స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడని, పేదల సంక్షేమం, మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు తపించారు. తెలుగు వారి అభ్యున్నతి, ఆత్మగౌరవం కోసం అలు పెరగని పోరాటం చేసిన యుగపురుషుడు, తెలుగు కీర్తి, తెలుగు రీవి, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా వారు ఎప్పటికీ జనం గుండెల్లో కొలువై ఉంటారు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు, శ్రేయభిలాషులు, మిత్రులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 18 (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగ సందర్భంగా తన సొంత గ్రామంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి జనంపల్లి పురేందర్ రెడ్డి సంక్రాంతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన ఇంటి విలవేల్పు శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయంలో మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సన్నిధిలో పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు సమక్షంలో బంధువులు మిత్రులను అందరితో కలిసి ఘనంగా సంక్రాంతి వేడుకలు సంతోషంగా నిర్వహించుకున్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద పరికరాల పంపిణీ

### - వ్యవసాయ అధికారి శంకర్ లాల్



**చేవెళ్ల జనవరి 18(ప్రజా జ్యోతి):** వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చేవెళ్ల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. చేవెళ్లలో ఎడిఏ కార్యాలయంలో రాయితీ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తు న్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని చేవెళ్ల డివిజన్ పరిధిలో చేవెళ్ల షాబాద్ శంకర్పల్లి, మొయినాబాద్ మండలాల కు సంబంధించి ఎంపిక చేసిన రైతులకు పనిముట్లు పంపిణీ చేస్తారని తెలిపారు.

## కంటోన్మెంట్ బోర్డు విలీనానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ రిలే నిరహార దీక్ష



**బోయిన్ పల్లి, జనవరి 18. (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలనే డిమాండ్?తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం నుంచి రిలే నిరహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రకటించారు. కార్ఖానాలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ దీక్ష కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డులో ఎన్నో సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల హక్కులను కాలరాస్తూ నామినేటెడ్ సభ్యులతో పాలన కొనసాగించడం తీవ్రంగా ఖండనీయమన్నారు. తాజాగా మరోసారి నామినేటెడ్ సభ్యుల పదవీ కాలాన్ని పొడిగిస్తూ నోటిఫికేషన్ జారీ చేయడం ప్రజలపై అన్యాయమని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాల వల్ల నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతోందని ఆరోపించారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితిలో కంటోన్మెంట్ బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజల పక్షాన ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని, తమ డిమాండ్లు నెరవేరే వరకు రిలే నిరహార దీక్ష ఆగదని ఎమ్మెల్యే శ్రీగణేష్ హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకి రవీందర్, పెద్దాల నరసింహ, నాగేష్ యాదవ్, మారుతి గౌడ్, సత్యనారాయణ, వినోద్, మహేష్, ఈపూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక్ రెడ్డిని కలిసి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ బిఆరస్ పార్టీ నాయకులు



**రాజేంద్రనగర్, జనవరి 18 (ప్రజా జ్యోతి)** సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జిహెచవతీతీచంసి సర్కిల్ సంబంధించిన బిఆరస్ పార్టీ నాయకులు, బిఆరచవతీతీచస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి శాలువాలతో సన్మానించి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో కార్తీక్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో పార్టీలోనూ మరిన్ని పదవులు చేపట్టి రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఏ సమస్య ఉన్న ముందుండి పోరాడే కార్తీక్ రెడ్డికి మరింత శక్తిని భగవంతుడు అందించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆరచవతీతీచస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ ,కొలన్ ప్రదీప్ రెడ్డి, బుచ్చిరెడ్డి,రాజేందర్, మల్లేశ్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి,కొనమొల్ల శ్రీనివాస్,రాచమళ్ళ జయసింహ,హన్మంత్ ముదిరాజ్, మంచర్ల హరికృష్ణ, సాయి, యాదగిరి,కిట్టు,రమేశ్ రాథోడ్, కురుమ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా ప్రజలందరి హృదయాల్లో నిలిచిపోయిన మహానాయకుడు నందమూరి తారక రామారావు

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 18 (ప్రజా జ్యోతి) :** దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకుని వసంత నగర్?లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కులమతాలకు అతీతంగా ప్రజలందరి హృదయాల్లో నిలిచిపోయిన మహానాయకుడని కొనియాడారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు జివిఆర్, గోపిశెట్టి రఘు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, డివిజన్ అధ్యక్షురాలు రజిత, రామారావు చౌదరి, కిలారి బాబు, కొల్లి సత్యనారాయణ, చావా శ్రీనివాసరావు, ఏకనారాయణ, పొడుగు అప్పారావు, మూసపేట్ డివిజన్ ప్రెసిడెంట్ రాజు, జనార్దన్, నాని, కమ్మ సంఘ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్టీఆర్ ఘన నివాళులు అర్పించారు. పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీడీపీ పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఒక్కటై ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో హోరెత్తగా, ఎన్టీఆర్ ప్రాంగణం భావోద్వేగాలతో నిండిపోయింది. ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ ఈ సందర్భంగా తెలిపారు.

## అంబేద్కర్ చౌరస్తాలో ఘన నివాళులు

### - కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌కు హాస్మత్ పేట్ ఎస్సీ బస్తీ ఘన స్వాగతం



**బోయిన్‌పల్లి, జనవరి 18. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ పరిధిలోని హాస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాస్మత్‌పేట్ ఎస్సీ బస్తీ వాసులు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌ను ఆదివారం శాలువాతో సన్మానించి, బ్యాండ్ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా హరిజన బస్తీకి చేరుకున్నారు. హాస్మత్‌పేట్ హరిజన బస్తీ మహిళలు మంగళహారతులతో కార్పొరేటర్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం కార్పొరేటర్‌ను స్టేజ్‌పైకి ఆహ్వానించి పూలమాలలతో బస్తీ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు గడ్డం నర్సింగరావు, మడుగుల సూరి, బుర్రి యాదగిరి మాట్లాడుతూ, బస్తీలో సీసీ కెమెరాల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, కమ్యూనిటీ హాల్‌పై అదనపు అంతస్తు నిర్మాణం, డ్రైనేజ్ అవుట్‌లైన్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే గంజాయి, మద్యం దందాలకు చెక్ పెట్టేందుకు పోలీస్ పెట్రోలింగ్‌ను మరింత పెంచాలని కార్పొరేటర్ దృష్టికి తీసుకవచ్చారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్పందిస్తూ, బస్తీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, మౌలిక సదుపాయాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ బస్తీ అధ్యక్షులు గడ్డం నర్సింగ్‌రావు, బస్తీ సెక్రటరీ బుర్రి యాదగిరి, శంకరయ్య, మడుగుల సూరి, దేవేందర్, రాకేష్, పద్మలత, పోచమ్మ, సుమలత, పద్మ, గీత, జనార్ధన్, సాజిద్, మట్టి శ్రీనివాస్, గణేష్, శ్రీధర్, శివ, మధు, సాయికుమార్, పవన్, కరుణాకర్, ఖదీర్‌తో పాటు మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకే ఈ అవగాహన కార్యక్రమం

### - మహిళలు సొంతంగా ఆదాయం సృష్టించేందుకు పిజెటిఎయు విద్యార్థులు అవగాహన కార్యక్రమం
### -పిజెటిఎయు ప్రొఫెసర్లు, విద్యార్థులు
### - సుల్తాన్ పల్లి లో మహిళలకు అవగాహన కల్పించిన,పిజెటిఎయు ప్రొఫెసర్లు, విద్యార్థులు



**రాజేంద్రనగర్, జనవరి 18 (ప్రజా జ్యోతి)** మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకే ఈ అవగాహన కార్యక్రమం అని పిజెటిఎయు ప్రొఫెసర్లు, విద్యార్థులు పేర్కొన్నారు. ఆదివారం గ్రామీణ పని అవగాహన కార్యక్రమంలో భాగంగా సైఫాబాద్లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ విద్యార్థులు ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో గ్రామంలోని మహిళలకు సొంతంగా ఆదాయ వనరులు సృష్టించే విధంగా పిజెటిఎయు ప్రొఫెసర్లు విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలు తమ సొంత వ్యాపారం ప్రారంభించుకునేందుకు కొత్తగా వెన్ను తంగా ఆలోచనలు చెప్పేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు. ప్రతి మహిళ ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలు పంచుకునేలా ఈ కార్యక్రమాన్ని ఆట రూపంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు వారు ఎంతో ఉత్సాహంగా సమాధానాలు ఇచ్చారన్నారు ఈ ఆట లు ఆరు చెట్లు ఉండగా ప్రతి మహిళకు ఒక్కో చిట్ ఇచ్చారు. ఆ చిట్లో ఉన్న చిత్రానికి అనుగుణంగా ఓహో ఒక వ్యాపార ఆలోచనలు చెప్పమని వారిని కోరడం జరిగిందన్నారు మహిళ కొత్తగా విన్ను తంగా వ్యాపార ఆలోచనలు సూచించారు మహిళలకు ఆ ఆలోచనలను అమలు చేసే విధంగా సూచనలు చేశారు. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచే స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిజెటిఎయు, కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ సైఫాబాద్ కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ శిరీష దీప్తి, డాక్టర్ గాయత్రి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తాలో అమావాస అన్నప్రసాదం

**బోయిన్‌పల్లి, జనవరి 18. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ పరిధిలోని అస్మత్ పేట్ అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం అమావాస సందర్భంగా ఆర్యవైశ్య సంఘం బోయిన్?పల్లి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అన్నారు. అన్నప్రసాద కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు బాలేశం, రాము, వీరేశం, వెంకటేశం, చంద్రశేఖర్, అశోక్, శ్యాంసుందర్, హరిబాబు, నాగశెట్టి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

## - ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



అధ్యక్షులు చింతల రవికుమార్,మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు అనిల్ చౌదరి,మాధవరం నర్సింగ్ రావు,కొడాలి గోపీ,లగ్గోని శ్రీధర్ గౌడ్,సతీష్,మనోజ్,రాఘవేంద్రరావు మరియు ఎన్. టీ. ఆర్ అభిమానులు భారస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలుగువారి ఖ్యాతిని ఖండాతరాలకు చాటి చెప్పిన మహోన్నత శక్తి నందమూరి తారకరామారావు 30వ వర్దంతి సందర్భంగా వనస్థలిపురం పనామా వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎల్. బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో కోట్లనుకోట్ల అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. ఎన్. టీ. ఆర్. భారతదేశ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించారు అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి రావడం జరిగింది అని గుర్తు చేశారు. అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం. ఆయన వేసిన బాట అనుసరణీయం. మరొక్కమారు ఆయనకు స్మృత్యంజలి ఘటిస్తున్న అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బి. ఎన్. రెడ్డి. నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ

# ప్రజా జ్యోతి నిజాన్ని నిర్భయంగా రాస్తుంది

## - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్
## - ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు

**చేవెళ్ల జనవరి 18(ప్రజా జ్యోతి):** ప్రజాజ్యోతి పత్రిక నిజాన్ని నిర్భయంగా రాస్తుందని బిఆరచవతీతీచస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ను మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను నిష్పక్షపాతం గా వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజల గొంతుకగా ప్రజాజ్యోతి నిలుస్తోందని వారు పేర్కొన్నారు. నిజాయితీగల జర్నలిజంతో ప్రజల్లో విశ్వాసం సంపాదించుకున్న ప్రజాజ్యోతి పత్రిక మరింత ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, మాజీ సర్పంచ్ ఊరడి నర్సింలు, మాణిక్య రెడ్డి, దండు సత్యం, భాస్కర్ రెడ్డి, శేఖర్, రాజు, మాణిక్యం, కృష్ణ, నలోల్ల ప్రవీణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో ప్రజాస్వామ్య హక్కుల ఖూనీ

## - మన్నె క్రిశాంక్ ఆగ్రహం



**బోయిన్ పల్లి, జనవరి 18. (ప్రజా జ్యోతి):** బీజేపీ కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డులో ఎన్నికలు నిర్వహించకుండా, అటు జీహెచ్ఎంసీలో విలీనం చేయకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నెక్రిశాంక్ తీవ్రంగా విమర్శించారు. కంటోన్మెంట్ బోర్డులో నామినేటెడ్ పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని నిరసిస్తూ, కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం ఎదుట నామినేట్ కుర్చీతో పాటు జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కంటోన్మెంట్ బోర్డులో ఎన్నికలు నిర్వహించకపోవడం, అలాగే జీహెచ్ఎంసీలో విలీనం చేయకపోవడం ద్వారా ఒకే నామినేటెడ్ పాలన కొనసాగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత ఎన్నికైన ప్రతినిధులు లేకుండా పాలన సాగించడం అన్యాయమన్నారు. బిఆర్ఎస్‌కు చెందిన కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు కోర్టును ఆశ్రయించి ఎన్నికలు నిర్వహించాలని కోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చినా కూడా ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేయడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఎన్నికలు లేకపోవడంతో కంటోన్మెంట్ ప్రజలు తమ సమస్యలను ఎవరి వద్ద చెప్పుకోవాలో తెలియక అయోమయ పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లను మల్కాజిగిరిలో కలపడం జరిగిందని, మరోవైపు బోర్డులో ప్రజాప్రతినిధులు లేకపోవడం వల్ల ప్రజల ఇబ్బందులు మరింత పెరిగాయని అన్నారు. కంటోన్మెంట్ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఈ పోరాటం కొనసాగుతుందని, ఎన్నికలు నిర్వహించే వరకు లేదా జీహెచ్ఎంసీలో విలీనం చేసే వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని మన్నె క్రిశాంక్ హెచ్చరించారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస దాడులను ఖండించిన సగర సంఘం

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి18(ప్రజాజ్యోతి)** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్నవరుస దాడులను,హత్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సగర సంగం వనస్థలిపురం జనరల్ సెక్రెటరీ రామ్మోహన్ సాగర్ అన్నారు. ఆదివారం సగర సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు అధ్యక్షతన వనస్థలిపురం సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు దాడుల్లో మృతి చెందిన హిందువుల ఆత్మకు శాంతి చేకూరాలని వారు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ సాగర్ మాట్లాడుతూ హిందువులపై జరుగుతున్న హత్యలు దాడులను వెంటనే నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గొబ్బురి ఆంజనేయులు, సంఘం గౌరవ సలహాదారులు జయన్న, మాజీ అధ్యక్షుడు కొండన్నసాగర్, ఉపాధ్యక్షుడు శేషు, గాజుబండ సంజన, వేముల లక్ష్మయ్య సగర సంఘం సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మద్యం తాగి వాహనాలు నడపొద్దు

## - కొత్తూరు సీఐ నర్సయ్య
## - కొత్తూరులో రోడ్డు భద్రత వార్షికోత్సవాలు



**నందిగామ, జనవరి 18(ప్రజాజ్యోతి):** వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కొత్తూరు సీఐ నర్సయ్య అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలోని కూరగాయల మార్కెట్లో,మెయిన్ రోడ్డుపై సిబ్బందితో వాహనదారులకు పలు అంశాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నర్సయ్య మాట్లాడుతూ..డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు.డ్రైవింగ్ చేసేవారికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు వాహనం పత్రాలు ఉండాలని సూచించారు. అతివేగంగా వాహనం నడపవద్దని రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ఇక మీదట వాహనం నడిపేటప్పుడు మద్యం సేవించమని హెల్మెట్ ధరిస్తామని అత్యధికంగా నడపమని ప్రతిజ్ఞ చేశారు. ఒకవేళ మద్యం తాగి వాహనం నడిపినట్లయితే ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉంటుందని కాబట్టి కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలు జాగ్రత్తగా నడపాలని కొత్తూరు సీఐ నర్సయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 30 వ వర్ధంతి

## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మధుయాష్కిగౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలుగు ప్రజల అభిమాన నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో భాగంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ వనస్థలిపురం పనామా గోదాముల చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, శ్రీపాల్ రెడ్డి వేణుగోపాల్ యాదవ్ చెన్నగోని రవీందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ బుడ్డ సత్యనారాయణ కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్తలు కంచర్ల కవిత ఎల్బీనగర్ హనుమాన్ దేవాలయ కమిటీ ధర్మకర్తలు భవాని శంకర్, సాయికుమార్, నాయకులు దేరంగుల కృష్ణ, ఎస్టీ సెల్ ఎల్. బి నగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, గణేష్ రెడ్డి, విద్యా రెడ్డి, వినయ్ పటేల్, శ్రీనాథ్, శాలిని, చిరంజీవి, మోకిల్ల వెంకట్ రెడ్డి, బాబా యాదవ్, కోలను సుధాకర్ గౌడ్, కొప్పుల వెంకటరెడ్డి, గోపాల్ రెడ్డి, పోచబోయిన సురేష్, చంద్రకాంత్ గౌడ్, బాలు యాదవ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలుగు ఆత్మగౌరవానికి ప్రతీక పేద ప్రజల గుండె చప్పుడు అయినా స్వర్గీయ విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు పేదల పెన్నిధి తెలుగు ప్రజల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా వనస్థలిపురం పనామా చౌరస్తా ఎన్టీర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అలాగే తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మరియు లక్ష్మి ప్రసన్న ముఖ్య అతిధులు గా పాల్గొని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.... ఈ సందర్భంగా హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు పేదలకి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు నివాళులు అర్పించిన వారిలో కొడాలి గోపి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వేముల పృధ్వి చౌదరి, శాంతినికేతన్ స్కూల్స్ అధినేత గాడిపర్తి రాధాకృష్ణ , లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్స్ చైర్మన్ సోమవారపు కార్తీక్ కొల్లూరి శ్రీనాథ్ శాలిని అజీజ్ శ్రీకాంత్ గాంధీ చందు నల్లమోతు సుధాకర్, పాములపాటి శ్రీనివాసరావు , గాదిపర్తి గోవర్దన్ , కర్నాటి కృష్ణమూర్తి , కర్నాటి అనిల్ , కర్నాటి ప్రసాద్ , భుజంగ రెడ్డి ఓంకార్ , మాధవరావు ,బొగ్గవరపు రామాంజినేయులు , వీరమల్లు , శ్రీను ,యువిఎన్ బాబు , గాంధీ, చందు, మురళీధర్ రెడ్డి, బబ్బురి ఆనంద్ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, యం యస్ కుమార్, చందు గౌడ్ , పల్లెకృష్ణ,గోపాల్ రెడ్డి, శేఖర్ గౌడ్, బాలకృష్ణయాదవ్, లక్ష్మణ్, బాబా యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# గుండె ఆపరేషన్‌కు నాయకుల ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి జనవరి18 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన తిక్కల వెంకటయ్య అకస్మాత్తుగా ఇటీవల శుక్రవారం రాత్రి గుండె నొప్పితో బాధపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ప్రాగ్మా హాస్పిటల్?కు తరలించారు. వైద్య సిబ్బంది సూచన మేరకు తిక్కల వెంకటయ్యకు గుండె చికిత్స చేయాలని ఆదేశించారు. దీంతో ఆదివారం రాంపూర్ గ్రామ హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ ముక్తాల నరసింహ గౌడ్,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వట్టెల శ్రీశైలం యాదవ్ నాయకులతో కలిసి ఆదివారం హైదరాబాదులో చికిత్స పొందు తున్న తిక్కల వెంకటయ్య మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చికిత్స నిమిత్తం తక్షణ సహాయంగా ముక్తాల నరసింహ గౌడ్ రూ. 10వేల రూపాయలు,శ్రీశైల గౌడ్ రూ. 5వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మిద్దెల శ్యాంసుందర్ రెడ్డి,మణేమ్మ యాదయ్య,గ్రామ వార్డు సభ్యులు తిక్కల జంగయ్య,మాజీ వార్డు సభ్యులు మీసాల అంజనేయులు,నాయకులు చిన్న హరి మోహన్‌రెడ్డి,రాఘవేందర్,పాండు,మ హేష్,హరికృష్ణ,అర్జున్,సుబ్బారావు తదితరులు ఉన్నారు.



# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ 231 మందిపై కేసులు



**శేరిలింగంపల్లి, జనవరి 18 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్? స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్?లో భాగంగా మొత్తం 231 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 187 ద్విచక్ర వాహనదారులు, 15 ఆటోలు, 29 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్? ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే --- 203 మంది ఎంజి/100 ఎంఎల్ నుంచి 200 ఎంజి/100 ఎంఎల్ మధ్య, 16 మంది 201 ఎంజి/100 ఎంఎల్ నుంచి 300 ఎంజి/100ఎంఎల్ మధ్య, 12 మంది 301 ఎంజి/100 ఎంఎల్ నుంచి 550 ఎంజి/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్‌అమౌంటింగ్ టు మర్డర్ కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (12.01.2026--17.01.2026)లో మొత్తం 45 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరి ంచాయి. 05మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 40 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్‌పోలీస్ అధికారులు తెలిపారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన మాధవి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



**రాజేంద్రనగర్, జనవరి 18 (ప్రజా జ్యోతి)** మాధవి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆరచవతీతీచస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి లను కలిసి నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాధవి నగర్ కాలనీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ మాట్లాడుతూ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తమ పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలు విశేష ఫలితాలు ఇచ్చాయని ప్రశంసించారు. ముఖ్యంగా మహిళలు పేదలు మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ఆమె చేసిన సేవలు అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల మేలు కోసం ఆమె సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాధవి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మాధవి నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి బాలిశ్వర్ రెడ్డి, సిబిఐటి ప్రొఫెసర్ సురేష్ బాబు,సిబిఐటి ప్రొఫెసర్ స్వామి దాసు,వెంకటేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్, రామానందయ్య,గోపాల్ రావు, నారాయణరాజు, మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరియాదగిరి,నాగేంద్ర చారి,సత్యం,ఎస్ యాదయ్య,జనార్ధన్ రెడ్డి, బాలయ్య, బాబు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# బోయినపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు వైభవం



**బోయినపల్లి, జనవరి 18 (ప్రజా జ్యోతి):** బోయినపల్లి న్యూ సిటీ కాలనీలో ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు ఆదివారం రెండో రోజు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి దివ్య ప్రబంధ పారాయణాలు నిర్వహించగా, సాయంత్రం గోవర్ధన గిరిధారి ద్రావిడ ప్రబంధ పారాయణాలను పారాయణికులు భక్తిశ్రద్ధలతో పఠించారు. ఈ ఉత్సవాలను ప్రధానార్చకులు రంగనాధాచార్యులు, శ్రీకాంతాచార్యులు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. సాయంత్రం ప్రధాన ఆలయ ముఖ మండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టి సహస్ర నామార్చనలు నిర్వహించార ు. వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ నిత్య కైంకర్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రంగనాధాచార్యులు మాట్లాడుతూ అధ్యయనో త్సవాలు అనగా దేవాలయాల్లో, ముఖ్యంగా శ్రీవైష్ణవ సంప్రదాయంలో భగవంతుని స్తుతిస్తూ వేదాలు, దివ్య ప్రబంధాలు (తమిళ వేదాలు) పారాయణం చేసే వైభవోపేతమైన ఉత్సవాలుగా శాస్త్రాలు పేర్కొంటాయని తెలిపారు. బోయినపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో త్వరలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో అధ్యయనోత్ సవాలు ప్రారంభించి, ఆలయానికి రంగులు వేయడం, ఉత్సవాలకు సంబంధించిన పనులు మొదలుపెట్టడం ఆనవాయితీగా కొనసాగుతోందని వివరించారు. సోమవారం అధ్యయ నోత్సవాలు ముగుస్తాయని, అనంతరం బ్రహ్మోత్సవాల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, లక్ష్మణ్, యాదయ్య, పవన్ స్వామి, సుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వెంకట రమణ, చంద్రకుమార్, పార్థ సారథి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి కలిసిన చైతన్యపురి కాలనీ సభ్యులు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చైతన్యపురి కాలనీ సభ్యులు సమస్యలు గురించి ఎమ్మెల్యే కు విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధిలో అన్నివిధాలా తోడు ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు కృష్ణ మూర్తి,వైస్ ప్రెసిడెంట్ రఘునాథ రెడ్డి,శరత్ కుమార్, జనరల్ సెక్రటరీ రామారావు,కాలినీ సభ్యులు పద్మనాభ శాస్త్రి, కృష్ణయ్య,పవన్ కుమార్, అజయ్ పాల్,



# నందమూరి తారక రామారావు 30 వర్ధంతి

## -కట్ట వెంకటేష్ గౌడ్ తెలుగుదేశం పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్





**శేరిలింగంపల్లి,జనవరి 18 (ప్రజాజ్యోతి):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా నేడు ది:18-01-2026 ఆదివారం ఉదయం 7:00 గంటలకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా. లోకేష్ తోపాటు హైదరాబాదులోని ఎన్టీఆర్ ఘాట్ ను సందర్శించి నివాళులర్పించడం జరిగింది. తదనంతరం శేర్లింగంపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో, జెపి నగర్,మాదాపూర్ డివిజన్లో సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించడం జరిగింది. తదుపరి మియాపూర్ డివిజన్లో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి. అమర్ చందు గారి ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ 30వ వర్ధంతి సందర్భంగా నిర్వహింపబడిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగినది. తదనంతరం భాగ్యనగర్ డివిజన్లో గల శాతవాహన నగర్ లోని దావులూరి నవీన్, పరుచూరి జగదీష్ బాబు, పుల్లారావు బిజెపి-కృష్ణంరాజు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కట్టా. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... స్వర్గీయ ఎన్టీ రామారావు పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు కూడు, గూడు మరియు నీడ కల్పించిన మహానుభావుడు పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు పరచి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం తెచ్చి ఎందరికో రాజకీయ భవిష్యత్తును చూపెట్టిన మహానుభావుడు అనియు రెండు రూపాయలకు కిలో బియ్యం, మద్యపాన నిషేధ పథకాన్ని సైతం అమలు చేసి భారతదేశంలోని గొప్ప సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి చూపించిన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆ రోజులలోనే ఆయన ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి యావత్ భారతీయుల మనసులను దోచుకున్న మహనీయుడుగా నిలిచారు అని పేర్కొన్నారు. సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొంది భగవంతుడు అంటేనే ఆయన నటించిన రాముడు, కృష్ణుడు పాత్రలను పోషించి ప్రజలు మనస్ఫూర్తిగా ఆరాధించే విధంగా ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. నీతివంతమైన రాజకీయాలు చేయడంలో తెలుగుదేశం పార్టీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి శివ గౌడ్, చిట్టిబాబు, పోలిన సుబ్బారావు,కోటేశ్వరరావు, ఐలేష్ యాదవ్, బిఎసచవతీతీచన్ కిషోర్ కుమార్, సోమ. మధుమోహన్ , దాసరి. అమర్ చందు,సాంబశివరావు, రాఘవేంద్రరావు, నాని, ఆనంద్,గౌతమ్,అప్పలనాయుడు,వెంకటేశ్వరరావు, గోపు వెంకట్, రాంబాబు, దావులూరి. నవీన్, పరుచూరి జగదీష్ బాబు, పుల్లారావు, రమేష్, వెంకటేశ్వరరావు, వేణు, హేమాద్రి నాయుడు,బిజెపి నాయకులు కృష్ణంరాజు ,శివాజీ, ఆలపాటి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

## -రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య





**చేవెళ్ల జనవరి 18(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి జాతర సందర్భంగా పక్షం ముందు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. రథోత్సవంలో చేవెళ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు భారీగా పాల్గొని రథం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. గోవింద గోవిందా నామస్మరణతో చేవెళ్ల మార్మోగింది. అదోత్సవంలో గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్లంపేట మున్సిపాలిటీలో

# కాషాయా జండా ఎగరేస్తాం

## - చైర్పర్సన్ అభ్యర్థినిగా రీతు నాయక్

## -ఎంపీ ఈటల రాజేందర్



ఎల్లంపేట్ మున్సిపాలిటీలో కాషాయా జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని సోను ఫంక్షన్ హాల్లో మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులను పోటీలో పెట్టీ పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్తామని చెప్పారు. కాంగ్రెస్, బీఆరచవతీతీచస్ పార్టీ నాయకులు డబ్బులు ఖర్చుపెట్టి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నం చేస్తున్నప్పటికీ తమ స్వశక్తితో ఎన్నికల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ఎల్లంపేట్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగిరే విధంగా పనిచేయాలని ఎంపీ ఈటల రాజేందర్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఇదే వేదికగా రాజ బొల్లారం తండాకు చెందిన రీతు నాయక్ బిజెపి కండువా కప్పుకున్నారు, కాగా రీతు నాయక్ ను ఎన్నికల కోడ్ అనంతరం చైర్ పర్సన్ అభ్యర్థిని బరిలోకి బిజెపి దింపనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి,నియోజకవర్గం ఇన్ ఛార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్,ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,జల్లి శైలజాహరినాథ్,ప్రధాన కార్యదర్శి కంచుగంట మహేష్,సీనియర్ నాయకులు భూపాల్,పోచయ్య, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంకు ...తరలిన కామ్రేడ్లు

## -జెండా ఊపి బస్సును ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి



**చేవెళ్ల జనవరి 18(ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల వారోత్సవాల సందర్భంగా ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు చేవెళ్ల నియోజకవర్గ నుంచి సిపిఐ కార్యకర్తలు భారీగా బయలుదేరారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బస్సును జండా ఊపి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రబ్ లింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ పార్టీ అనే వారు పేర్కొన్నారు. సిపిఐ నాయకులు మండల కార్యదర్శులు చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి షాబాద్ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్ జీకే ఎం యు జిల్లా అధ్యక్షుడు జె అంజయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్, సుబ్బారెడ్డి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ జిల్లా మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల జన సేన కార్యకర్తలు గ్రామ కార్యదర్శులు ప్రజాసంఘాల నాయకులు కార్మికులు కర్షకులు రైతులు పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.

# చలో ఖమ్మం షాబాద్ నుండి బయలుదేరిన సిపిఐ నాయకులు

**షాబాద్ జనవరి 18(ప్రజాజ్యోతి)** షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం ఆధ్వర్యంలో ఖమ్మం బయలుదేరిన కార్యకర్తలు ఖమ్మంలో భారి ఎత్తున 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని బయలుదేరిన షాబాద్ మండల కార్యదర్శి ఈ కార్యక్రమంలో కలాల్ రాజేందర్ గౌడ్, మళ్ళీ మధు, తూర్పాటి రఘురామ్, నక్కని జంగయ్య,మార్కామాధవ్ పాలమాకుల ఆనందం దుర్గయ్య మరియు సిపిఐ కార్యకర్తలు, బస్సు బయలుదేరి ఖమ్మం బయలుదేరి వెళ్ళినారు



# దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ

## -ప్రతి అమావాస్యకు అన్నదానం

## -రాళ్ళపల్లి రమేష్ గుప్తా



**మేడ్చల్, జనవరి 18(ప్రజాజ్యోతి):** మేడ్చల్ పట్టణంలోనీ ఏడు గుళ్ళు అమ్మవారి ఆల యం వద్ద శ్రీ పాద వల్లభ ట్రస్టు ఆధ్వర్యంలో మౌని అమావాస్యను పురస్కరించుకొని మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ట్రస్టు చైర్మన్ రమేష్ గుప్తా మాట్లాడుతూ.. ప్రతి నెల అమావాస్య రోజున అన్నార్తులకు ఒక్క పూట కడు పునిండా అ న్నం పెట్టడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పలువురు దాతల సహా యంతో ప్రతి అమావాస్య రోజున ఇంతటి గొప్ప పనిని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాన వితరణకు సహకరిస్తున్న దాతలందరికీ ట్రస్ట్ చైర్మన్ రమేష్ గుప్తా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నర్సిం హులు పటేల్, శేకర్ పటేల్, జాంలాల్ నాయక్, నర్సింహ, ఓంకార్, సంతోష్, అశోక్ పాల్గొన్నారు.

# రూ.80 లక్షలతో నూతన తహాశీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవం

**- నేడు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం**




**శామీర్ పేట్, జనవరి 18, (ప్రజాజ్యోతి)** ఓ కంపెనీ వారు స్వచ్ఛందగా ముందుకు వచ్చి ఎంతో ఉన్నతాశయంతో, స్ఫూర్తిదాయకంగా నిలుస్తు సమాజానికి అవసరమైన ప్రభుత్వ భవనాన్ని నిర్మింప చేశారు. శామీర్ పేట మండల పరిధిలో ఉన్న మూడుచింతలపల్లి ప్రాంతాన్ని దాదాపు ఏడేళ్ళ క్రితం అప్పటి కేసీఆర్ బీఆరచవతీతీచస్ ప్రభుత్వం విడదీసి ప్రత్యేక మండలాన్ని అధికారికంగా ఏర్పాటు చేసింది. 13 గ్రామ పంచాయతీలతో కలిపి మూడుచింతలపల్లి మండలంగా ఏర్పాటు చేశారు. కాగా అప్పటి నుంచి ఇప్పటి వరకు మూడుచింతలపల్లి మండల తహాశీల్దార్ కార్యాలయం ఇరుకుగా ఉన్నా, అద్దె భవనంలోనే ఏళ్ళ తరబడి కొనసాగింది. ఈ కార్యాలయం ఇరుకుగా, అసౌకర్యంగా ఉండటంతో అటు అధికారులు, ఇటు ప్రజలు నిత్యం ఏళ్ళ తరబడి ఎన్నో ఇక్కట్లకు, అవస్థలకు గురయ్యారు. మూడుచింతలపల్లిలో మండల తహాశీల్దార్ కార్యాలయానికి సొంత భవనం లేక ఆ భవనంలో అవస్థలతో నడుస్తోందని, డోనేషన్తో కొత్త భవనాన్ని నిర్మింప చేయాలని పలువురు నాయకులు, అధికారులు తుర్కపల్లి సమీంపలోని బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ ) ఇంటర్నేషనల్ కంపెనీ, డాట్ల ఫౌండేషన్ వారిని కోరారు. దీంతో ఆ కంపెనీ వారు ఎంతో సహృదయంతో, మానవతా దృక్పదంతో, సమాజానికి సేవచేయాలనే ఉద్దేశంతో మూడుచింతలపల్లిలో మండల తహాశీల్దార్ కార్యాలయ నూతన భవనాన్ని నిర్మింప చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. బీఈ కంపెనీ డాట్లా ఫౌండేషన్ వారు దాదాపు రూ. 80 లక్షలను వెచ్చించి మూడుచింతలపల్లిలో తహాశీల్దార్ నూతన కార్యాలయ భవన నిర్మాణాన్ని చేపట్టారు. డాట్లా ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ విజయకుమార్ పర్యవేక్షిస్తు,మూడుచింతలప ల్లిలో ఏడాది కాలంలో తహాశీల్దార్ కార్యాలయ నూతన భవనాన్ని అవసరమైన అన్ని హంగులతో అత్యాధునిక సౌకర్యాలతో చేపట్టి ఎట్టకేలకు పూర్తి చేశారు. రూ. 80 లక్షల విరాళంతో మండల తహాశీల్దార్ కార్యాలయ నూతన భవనాన్ని నిర్మింప చేసి డాట్లా ఫౌండేషన్ వారు మేడ్చల్ జిల్లాలో సమాజ సేవలో స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలిచారు. దీంతో డాట్లా ఫౌండేషన్ వారిని మూడుచింతలపల్లి మండల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు ఎంతగానో ప్రశంసిస్తు కృతజ్ఞతలు తెలిపారు. మూడుచింతలపల్లిలో డాట్లా ఫౌండేషన్ వారు కొత్తగా నిర్మింపచేసిన మండల తహాశీల్దార్ కార్యాలయ భవనాన్ని 19న, సోమవారం ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా లాంచనంగా ప్రారంభోత్సవం చేయనున్నారు.

# పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి దాతల ముందడుగు

**- అందరి సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా**

**- బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తలారి యాదయ్య**



**చేవెళ్ల జనవరి 18(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని చేవెళ్ల గ్రామం అంబేద్కర్? నగర్ కాలనీ 14వ వార్డులో ఉన్న పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి దాతలు తలారి యాదయ్య, బేగరి రామకృష్ణ (న్యాయవాది) ముందుకు రావడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ బరిలో ఉన్న తలారి యాదయ్య మాట్లాడుతూ.. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ నాయకులు, వార్డు పెద్దలతో కలిసి సమన్వయంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ వెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, సీనియర్ పాత్రికేయులు బి. వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు మల్గారి విజయభాస్కర్ రెడ్డి, బురాన్ విట్టలయ్య, ఊరెళ్ళా సత్యన్న, జైపాల్ రెడ్డి, పెంజర్ల అనంతరెడ్డి, మంగలి రాజు, దండు సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ బేగరి నర్సింలు, వార్డు సభ్యులు చాకలి కృష్ణ, తలారి శివ, శ్రీనివాస్, వెంకటేష్, సురేష్, అశోక్, బాలు, మల్లేష్, మహేందర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష**

**- వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ సీట్ బెల్టు**

**- సురక్ష అభియాన్ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించిన**

**- మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వరరావు**






**మహేశ్వరం, జనవరి 18, (ప్రజా జ్యోతి)** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వరరావు అన్నారు. సురక్ష అభియాన్ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం మహేశ్వరంలో నిర్వహించారు. మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు అలాగే ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రోడ్డు సురక్ష అభియాన్ రహదారి భద్రత అభియాన్ 2026 పై ట్రాఫిక్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం వాహనదారులకు నిర్వహించి అలాగే మహేశ్వరంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, శిక్షలు చట్టపరమైన చర్యలపై ప్రజలకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే జరిమానాలు, జైలు శిక్షలు, సామాజిక సేవ విధించే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే హెల్మెట్ సీట్ బెల్ట్ పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడపడం, తప్పు రాంగ్ రూట్లో వెళ్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, అధిక వేగంతో వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి చర్యల వల్ల జరిగే తీవ్ర పరిణామాలను ప్రజలకు వివరించారు. ఇలాంటి తప్పిదాలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, మీ కుటుంబ సభ్యులు రోడ్డున పడవలసి వస్తుందని తెలిపారు. ఏ ఉద్యోగైనా హెల్మెట్ ధరించుకొని ఆఫీసుకు వెళ్లాలి హెల్మెట్ లేకుండా ఏ ఉద్యోగి ఆఫీసుకు వెళ్లిన లోపలికి పర్మిషన్ ఇవ్వొద్దని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారు ప్రభుత్వ ఉద్యోగులైతే, కోర్టు శిక్ష పడిన సందర్భంలో విధుల నుండి సస్పెండ్ చేయబడతారని స్పష్టం చేశారు. అదేవిధంగా సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ క్రమశిక్షణ పాటించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలు కాపాడుకోవచ్చని ప్రతి ఒక్క వాహనదారునికి అవగాహన కార్యక్రమం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు. ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వరరావు. ఎసచవతీతీచలు. ప్రసాద్. రాఘవేందర్. ధనుంజయ్. ట్రాఫిక్ ఎసచవతీతీచ పాండు. కానిస్టేబుల్ మహేశ్వరం పోలీస్ స్టేషన్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం

**- రానున్న 2028 ఎన్నికలలో బీసీనే ముఖ్యమంత్రి**

**- పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**

**- జాజుల శ్రీనివాస్ గౌడ్ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు**











**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన సర్పంచ్ , ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎల్బీనగర్ లోని స్వకులశాలి భవన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అధ్యక్షతన వహించగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిధిగా విచ్చేసి చేనేత ఐక్యవేదిక క్యాలెండర్ ను అలాగే గెలుపొందిన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ , ఉప సర్పంచ్ , వార్డ్ మెంబర్లకు ఘనంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఈటల రాజేందర్ మాట్లాడుతూ గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియాజేస్తూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీ లు సత్తా చాటాలని అన్నారు. బీసీ ల రాజ్యాధికారం దిశగా ప్రతిఒక్కబీసీలు పాటుపడాలని అన్నారు. అలాగే పలువురు వక్తలు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు , బీసీ సంక్షేమ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జెల్ల మార్కండేయులు చేనేత దినోత్సవ రూపకర్త యర్రమాద వెంకన్న, సీనియర్ హై కోర్ట్ అడ్వకేట్ రాపోలు భాస్కర్ , బి ఎన్ రెడ్డి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత తదితరులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్స్ పేరిట ప్రభుత్వాలు బీసీలను మోసం చేసారని , బీసీల ఎదుగుదలకు అడ్డుగా మారి బీసీ లను రాజకీయంగా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఎక్కడ బీసీలకు అవకాశం వచ్చిన పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని , జనరల్ స్థానాల్లో కూడా పోటీ చేయడానికి కూడా వెనకాడకూడదని అన్నారు. ముఖ్యంగా పద్మశాలీలు రాజకీయంగా వెనకబడ్డారని అలాగే పద్మశాలి సామాజిక వర్గం ప్రజలంతా మంచిమనుషులని , పద్మశాలి అంటేనే ప్రతిభశాలి లు అన్నారు. అలాగే చేనేత వృత్తిమీద ఆధారపడ్డ కార్మికులకు నేటి ప్రభుత్వం మొండి చెయ్యి చూపిస్తూ కార్మికులను సంక్షేమ పధకాల పేరిట ఇబ్బందులకు గురి చేస్తున్నారని , నేతన్న ఆత్మహత్యలు చేసుకొని మరణిస్తుంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వేముల బాలరాజు, బూర మల్లేశం , కర్నాటి మనోహర్ , రాపోలు పుండరీకం, జెల్ల రఘు, మ్యాడం రామకృష్ణ చెరుకు మల్లయ్య , జెల్ల నరేందర్ ,అందే జ్యోతి , చెరుకు విజయ్ , ఏలే మహేష్ నేత , సామల స్వప్న , జెల్ల పర్వతాలు , ఎలగందులు కృష్ణవేణి , చెన్నూరి విజయలక్ష్మి , రావిరాళ శ్రీనివాస్ , అశోక్, బండారి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు రుజువు చేయ్ లేకుంటే క్షమాపణ చెప్పు

**-కాంగ్రెస్ పెద్దలు నాకు ఇచ్చిన హామీతో కాలే యాదయ్యను గౌరవిస్తూ తను చేసిన అక్రమాలపై నోరు విప్పలేదు ఇలాగే వ్యవహరిస్తే చేవెళ్ల గడ్డపై నువ్వు ఎలా తిరుగుతావో చూస్తా**

**- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పామెన భీంభరత్ ఎమ్మెల్యే కాలె యాదయ్యకు సవాలు**

**- మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫాంలు ఇచ్చేది నేనే అని స్పష్టం**



**మొయినాబాద్: జనవరి 18 (ప్రజా జ్యోతి)** నాపై లేనిపోని ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య వాటికి సంబందించి ఆరోపణలను రుజువు చేయాలని లేని పక్షంలో క్షమాపణ చెప్పాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పామెన భీంభరత్ కాలె యాదయ్యకు సవాలు విసిరారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో పోటి చేసే కాంగ్రెస్ అభ్యర్థులకు నియోజకవర్గ ఇంచార్జ్ గా తానే పార్టీ తరపున భీఫాంలు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆదివారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో విలేకరుల సమావేశంలో భీంభరత్ మాట్లాడుతూ తనపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని.. చేసిన ఆరోపణలు రుజువు చేయాలని లేకుంటే చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాను 2018 సంవత్సరంలో ఆగష్టు నెలలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమకుమార్ రెడ్డి సమక్షంలో దాదాపు 2 వేల మందితో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల అసెంబ్లీ టికెట్ కేఎస్. రత్నంకు ఇచ్చిందని ఎన్నికల్లో రత్నం ఓటమి తరువాత మోసం చేసి పార్టీని వీడిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పటి నుంచి పార్టీ అభివృద్ధికి పనిచేస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో షాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ చెప్పడానికి కూడా బయపడిన సమయంలో అధిక స్థానాలను గెలిపించుకోవడం జరిగిందని చెప్పారు. 2014లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ద్వారా గెలిచిన కాలె యాదయ్య అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశాడని ఆరోపించారు. తనపై అనేక ఆరోపణలు చేపి పీడీ యాక్టు కేసులు. ఎన్‌కౌంటర్ చేసేందుకు ప్రయత్నించాడని భీంభరత్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎమ్మెల్యేగా గెలు పొంది ఇతర పార్టీలకు వెళ్లిన ఆయన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అనేక రకాలుగా ఇబ్బందులుకు గురి చేశాడని, పార్టీనే నమ్ముకొని పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న కాలె యాదయ్య వాటిని నిరూపించాలని లేకుంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ విషయాన్ని కాంగ్రెస్ అదిష్టానం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. పార్టీ పెద్దలు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నాని చెప్పారు. ముఖ్యమంత్రి, ఇతర పార్టీ నాయకుల మీద గౌరవంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ వెళ్తున్నట్లు తెలిపారు. నేను ఎవరీ దగ్గర డబ్బులు వసూళ్లు చేయాలేదని స్పష్టం చేశారు. కాలె యాదయ్య నువ్వు అబద్దాలు ఆడకుండా పనిచేసుకో. నా దగ్గరకు రాకు నాప్రతిష్టతను దెబ్బతీయాలని చూడకని హెచ్చరించారు. చేవెళ్ల ప్రజలు నీకు మంచి అవకాశాన్ని ఇచ్చారని మంచి పనులు చేసి ప్రజల దగ్గర మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. చేవెళ్ల నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీల్లో కాం గ్రెస్ గెలుపు కోసం పనిచేస్తానని.. అన్ని వార్డుల్లో త్వరలో ప్రచారం చేస్తానని తెలిపారు. అంతే కాకుండా పార్టీ ఇంచార్జ్ ఎన్నికల్లో పోటీ చేసే పార్టీ అభ్యర్థులకు తానే పార్టీ భీంఫాంలు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మండల పార్టీ ఆధ్యక్షుడు తమ్మళి మానయ్య, ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి. పురాణం విభద్రస్వామి, బైకని కుమార్ యాదవ్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మహిళా ఉపాధ్యాయురాలు అదృశ్యం

**-ఆందోళనలో కుటుంబ సభ్యులు బంధువులు**



**తాండూరు జనవరి 18 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన అరుణ అనే మహిళా ఉపాధ్యాయురాలు హైదరాబాద్ లోని బడంగ్ పేట్ లో (బయో. సైన్స్) ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. శనివారం రోజు 17 జనవరి 2026న తాండూరు నుండి బయలుదేరి ఉదయం 10 గంటలకు మహాత్మా గాంధీ బస్ స్టేషన్ లో బస్సు దిగి మరో బస్సు ఎక్కే క్రమంలో ఈ బస్సు ఎక్కిందో ఎక్కడికి వెళ్లిందో తెలియదని ఆమె భర్త ఎ దేవేందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ మహిళా ఉపాధ్యాయురాలికి కొద్దిగా మానసికంగా మతిస్థిమితం సరిగా లేదని చెప్పారు. ఎక్కడైనా కనిపిస్తే ఈ క్రింది మొబైల్ నెంబరుకు కాల్ చేయగలరని మనవి చేశారు. మరిన్ని వివరాల కోసం దేవేందర్ రెడ్డి విశ్రాంత ఉపాధ్యాయుడు వినాయక మందిరం ప్రక్కనఆదర్శ తులసీనగర్ తాండూర్ సెల్ నంబర్ 9490269308 కు తగిన సమాచారం ఇవ్వాలని కోరారు.

# తాండూరు పట్టణంలో దారుణ హత్య

**-ఘటన స్థలాన్ని పరిశీలించిన తాండూరు డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య**



**తాండూరు జనవరి 18 ప్రజా జ్యోతి :–** హస్తి తగాదాల కారణంగా సొంత తమ్ముడిని హత్య చేసిన ఘటన తాండూరు పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. ఇట్టి విషయం తెలుసుకున్న తాండూరు డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం హత్యకు గల కారణాలపై స్థానికులు, కుటుంభసభ్యుల ద్వారా ఆరా తీశారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ తాండూర్ పట్టణం మాణిక్ నగర్ ప్రాంతంలో నివాసం ఉండే మోసిన్, రెహమాన్ ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఉన్న హస్తి ఇంటి స్థలం విషయంపై తరచుగా గొడవలు జరుగుతుండేవని చెప్పారు. ఇదే విషయమై ఆదివారం కూడ ఇంటి స్థలం కోసం గొడవ పడిన మోసిన్ అనే వ్యక్తి తన సొంత తమ్ముడు రెహమాన్ హస్తి కోసం అడ్డొస్తున్నాడని కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసిన హత్య చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# శంషాబాద్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**- చెట్టును డీకొన్న బైకు ఇద్దరు యువకులు మృతి**

**- మృతులు పశ్చిమ బెంగాల్, బీహార్ కు చెందిన వారిగా గుర్తింపు**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు**



**రాజేంద్రనగర్, జనవరి 18 (ప్రజా జ్యోతి)** అతి వేగంగా వెళ్తున్న ఓ బైకు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపల్లి వద్ద చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపల్లి నుంచి బహదూర్ గూడ వైపు వెళుతున్న (ఔదీ 10 జు 4721) బైక్ అతివేగంగా వెళుతూ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించారు. స్థానికులు శంషాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతులు వెస్ట్ బెంగాల్ కి చెందిన అభిజిత్ దాస్(25), అదేవిధంగా బీహార్ కి చెందిన సుజిత్ కుమార్ ముఖియా(20)గా గుర్తించారు. వీరిద్దరూ కొన్ని రోజులుగా బండారి ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ లో కార్మికులుగా పనిచేస్తున్నారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నవోదు చేసి శంషాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికపై కరణం కీర్తి రామకృష్ణను అభినందించిన సబితా ఇంద్రారెడ్డి



**మోమిన్‌పేట్ జనవరి 18 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కరణం కీర్తి రామకృష్ణను మాజీ హోం శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభినందించారు. ఆదివారం ఆమె నివాసం లో కరణం కీర్తి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా కరణం కీర్తి రామకృష్ణ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యావంతురాలైన ఆమె గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని అన్ని రంగాల్లో ప్రగతి సాధించేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజా సేవలో మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆమె కోరారు. అవసరమైన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు. అనంతరం రాజేంద్రనగర్ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్ల కార్తీక్ రెడ్డిని కరణం కీర్తి రామకృష్ణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ఒగ్గుడోలు గర్జన

**- రిపబ్లిక్ డే పరేడ్ 2026కు ఎంపికైన ధారూర్ ఒగ్గుడోలు కళాకారుడు.**

**-భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఢిల్లీ కర్తవ్యపథ్ వేదికగా నిర్వహించే 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు.**

**- 2026లో తెలంగాణ రాష్టం నుంచి ఒగ్గుడోలు విన్యాసం కళా ప్రదర్శనకు ఎంపిక**



**ధారూర్ జనవరి 18(ప్రజా జ్యోతి)**సౌత్ సెంట్రల్ జోన్ కల్చరర్ సెంటర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఒగ్గుడోలు కళను జాతీయ వేదికపై ప్రతిష్టాత్మకంగా ప్రదర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వికారాబాద్ జిల్లా ధారూర్ మండల కేంద్రానికి చెందిన కురువ పుష్పమ్మ. రామచంద్రయ్య. దంపతుల కుమారుడు కురువ శివకుమార్. జనవరి 26న భారత రాష్ట్రపతి . భారత ప్రధాని సహా దేశ విదేశా ప్రముఖుల సమక్షంలో కోట్లాదిమంది వీక్షించే గణతంత్ర దినోత్సవ పరేడ్లో ఒగ్గుడోలు కళా ప్రదర్శన చేసే అవకాశం దక్కినందున గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## పైప్ లైన్ లీకేజ్ ని మరమ్మతులు చేయించిన గ్రామ సర్పంచ్ కోలి వెంకటేశ్వర్



**ధారూర్ జనవరి 18(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ వివేకవాణి పాఠశాల ముందు లీకేజ్ కావడంతో గ్రామంలోకి సరిపడా మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని గ్రామ యువత సర్పంచ్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ కోలి వెంకటేశ్వర్. ఆదివారం నాడు జెసిబి ని పిలిపించి తనే స్వయంగా దగ్గరుండి పైప్ లైన్ కు మరమ్మతులు చేయించారు. దీంతో గ్రామ సర్పంచ్ చేసిన మంచి పనికి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఆయన వెంబడి మాజీ వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగొల్ల రమేష్. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చేనగళ్ల గోపాల్. గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**యాలాల్ జనవరి 18 ప్రజా జ్యోతి** యాలాల్ మండలపరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను అచ్యుతపూర్ గెట్ దగ్గర పట్టివేత అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పక్క సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను డ్రైవర్ శ్రీనివాస్ అదుపులోకి తీసుకున్నాం ు. ఇసుక రవాణాకు అవసరమైన అనుమతులు,పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి యాలాల పోలీస్ స్టేషనకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు. ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని యాలాల ఎస్సై విఠల్ రెడ్డి హెచ్చరించారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం



**తాండూరు జనవరి 18 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం 14వ వార్డ్ కు చెందిన వెంకటమ్మ అనే మహిళా అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, బివిజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి అంత్రక్రియల కోసం స్థానికుల ద్వారా ఆర్థిక సాయం అందజేశారని చెప్పారు.

# ఇండ్లు ఉన్నవాళ్లకే ఇందిరమ్మ ఇండ్ల...?

**-నిరుపేదలను పట్టించుకునే వారే లేరా...?**

**-కేవలం సొంత పార్టీ వాళ్లకే ఇందిరమ్మ ఇండ్ల...?**

**-బిజెపి నాయకులు వడ్ల వెంకటేశం చారి.**



**ధారూర్ జనవరి 18(ప్రజా జ్యోతి)** శిథిలా వ్యవస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో అని బిక్కుబిక్కుమంటు నివాసముంటున్న ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకుండా ఇండ్లు ఉన్న వాళ్లకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకుంటూ నిరుపేదలను గుర్తించకుండా కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన లీడర్లు కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం ఏమిటని వెంకటేష్ చారి ప్రశ్నించారు. మండల పరిధిలోని మోమిన్ కలాన్ గ్రామానికి చెందిన వెంకటేష్ చారి నివసిస్తున్న ఇల్లు శిథిలావ్యవస్థకు చేరింది. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రజా పాలనలో దరఖాస్తు కూడా పెట్టుకోవడం జరిగిందని ఇప్పటివరకు ఇల్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు ఉన్నవాళ్లకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే నిరుపేదలైన మమల్ని గుర్తించకుండా కేవలం సొంత పార్టీ వాళ్లకే ఇండ్లు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజా పాలనలో కేవలం కాంగ్రెస్ వాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం దారుణమని ఆయన మండిపడ్డారు. అధికారుల చేతులలో ఉంటే నిజమైన లబ్ధిదారులను గుర్తించి వాళ్లకి కేటాయించడం జరుగుతుండేదని ఇందిరమ్మ కమిటీలకు అప్పజెప్పడంతో ఇష్టం వచ్చిన వాళ్లకు కేవలం వాళ్ల సొంత పార్టీ వాళ్లకే కేటాయిస్తున్నారని ప్రజా పాలనలో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని గ్రామలలో నిరుపేదలను పట్టించుకోకుండా పెద్ద పెద్ద భూస్వామూలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం ఏమిటని అన్నారు. ప్రజా పాలనలో నిజమైన నిరుపేద కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని ఇందిరమ్మ ఇండ్లు కేవలం కాంగ్రెస్ పార్టీ వాళ్లకు మాత్రమే కేటాయిస్తున్నారని నిరుపేదలను ఆదుకోవాల్సింది పోయి భూస్వాములకు ఇవ్వడం ఏమిటని మండల అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకొని అందరికీ న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆయన కోరారు.



## సీనియర్ అకౌంటెంట్ శ్రీనివాస్ కు ఘన సన్మానం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 18** చౌడాపూర్ మండల పరిధిలోని భజ్య నాయక్ తాండకి చెందిన శ్రీనివాస్ గ్రూప్ – 3 పరీక్షల్లో సీనియర్ అకౌంటెంట్ గా సత్తా చాటి తాండూర్ లో విధులు నిర్వహించడానికి శుక్రవారం రోజు నగరంలోని శిల్పకళ వేదికలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సీనియర్ అకౌంటెంట్ గా నియామక పత్రం అందుకున్నా సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన విద్యార్థి శ్రీనివాస్ కు చౌడాపూర్ మండల ఎస్టీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ నాయకులు రామచందర్ నాయక్,శివరాం నాయక్,శ్రీనివాస్ నాయక్,తుకారాం నాయక్,రవి నాయక్,భాస్కర్ నాయక్,యువజన సంఘాల నాయకులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## కార్మికులకు ఇబ్బంది కలిగించే లేబర్ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలి

**-సిఐటియు ప్రజా సంఘాల డిమాండ్**



**తాండూరు జనవరి 18 ప్రజా జ్యోతి :–** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇబ్బంది కలిగించేలా తీసుకువచ్చిన లేబర్ కోడ్ చట్టాన్ని రద్దు చేసే వరకు మా పోరాటం కొనసాగుతుందని సిఐటియు నాయకుడు కే శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి నష్టం కలిగించేలా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ తో కార్మికుల హక్కుల్ని కాలరాస్తూ, ఉపాధి హామీని నిర్వీర్యం చేయడంతో పాటు విద్యుత్ సవరణ చట్టం పేరుతో రైతులను, పేద ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై సమరశీల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం, రైతాంగం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి విబిజి రామ్ జీ గా చట్టం చేసి పేదల పొట్ట కొట్టడానికి కేంద్ర సర్కార్ సిద్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గౌతాపూర్ గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్ రాధ, కో కన్వీనర్ బాలయ్య గౌడ్,ఐనెల్లి గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్ బిచ్చప్ప, కో కన్వీనర్ నరేంద్రమ్మ,కోటబాస్పల్లి గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్ రవి, కో కన్వీనర్ జగన్,అంగన్వాడీ టీచర్స్ కృష్ణవేణి, ఉమా దేవి, విజయలక్ష్మి,అన్న పూర్ణ,శాంతమ్మ,పద్మమ్మ, సాయప్ప తదితరులు పాల్గొన్నారు